www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 68 | మంగళవారం | 31, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నారాయణపుర్ ఎస్సీ హాస్టల్లో కలెక్టర్ నిద్ర

- భోజనంలో రుచి, శుచి, శుభ్రత పాటించాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** నారాయణపుర్‌లో గల ఎస్సీ హాస్టల్లో రాత్రి నిద్ర చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రుచి, శుచి, శుభ్రత పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు రాత్రి నిద్ర కార్యక్రమం భాగంగా నారాయణపుర్ మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్( ప్రీమెట్రిక్ )విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయడం జరిగింది.సాయంత్రం హాస్టల్ కుచేరుకున్న జిల్లా కలెక్టర్..విద్యార్థులను పలకరించి వారికి అందిస్తున్న భోజనం, రోజువారి దినచర్య గురించి కలెక్టర్ ఆరా తీశారు.హాస్టల్ పరిసరాలను, వంటశాలను

మిగతా 5లో..

## గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం..?

- మాజీ మంత్రి కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు.

మిగతా 2లో..

## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

- 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్ర వేత్తలు. ముందుగా రాత్రి

మిగతా 2లో..

## మదర్ డెయిరీకి శరాఘాతం

- విజయ డెయిరీ నెయ్యి వాడకానికి ఆదేశం
- ప్రభుత్వ నిర్ణయంతో నష్టాల్లోకి వెళ్లనున్న మదర్




**యాదగిరిగుట్ట,డిసెంబర్30(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో లడ్డూలు, ఇతర ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిని ఇకపై విజయ డెయిరీ నుంచి కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 1 నుండి విజయ నెయ్యిని అన్ని ఆలయాలు వినియోగించనున్నాయి.

మిగతా 2లో..



## మన్మోహన్ సింగ్ సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి

- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

### దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి

**హైదరాబాద్,డిసెంబర్30(వార్త వేదిక సూర్య):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు.

మిగతా 2లో..

### హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్బీఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం



**హైదరాబాద్,డిసెంబర్30(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు

మిగతా 2లో..



## అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటాం

- మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్య నాదెళ్ల
- నైపుణ్యాభివృద్ధి.. మౌలిక వసతుల పెంపుపై సీఎం దార్శనికతకు కితాబు
- సత్య నాదెళ్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్, డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్య నాదెళ్ల తెలిపారు. హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో ఆయనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం సోమవారం భేటీ అయింది. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతను సత్య నాదెళ్ల ప్రశంసించారు. నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే ఆర్థికాభివృద్ధికి దోహదపడి హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఉంచగలవని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోందని

మిగతా 2లో..

## రైతులతో చర్చలకు కేంద్రం సిద్ధం

- జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్30 (వార్త వేదిక సూర్య):** రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు

మిగతా 2లో..





## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్30(వార్త వేదిక సూర్య):** మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన

మిగతా 2లో..



## విద్యార్థులపై లాఠీ-ఛార్జి అమానుషం

- చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా
- బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్30(వార్త వేదిక సూర్య):** బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది

మిగతా 2లో..



## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

- 1,60,000 టెంట్లు, 1,50,000 టాయిలెట్లు
- 1250 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు

**మహాకుంభ్‌నగర్, డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభం


మిగతా 2లో..

### కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారికి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



- వివిధ ప్రాంతాల్లో ఏడు ఘోర ప్రమాదాలు
- ఏకంగా 240 మంది దుర్మరణం

## విమానయానాలకు చీకటి నెల డిసెంబర్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** 2024 ముగింపునకు చేరింది మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొత్తం ఏడు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం..?

(మొదటి పేజీ తరువాయి)

ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రతిష్ఠాత్మకంగా సీఎం నుంచి మంత్రుల వరకు కామన్ డైట్ అంటూ అట్టహాసంగా ప్రారంభించింది ఆరంభ శూరత్వమేనా అంటూ విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శం, నేడు అంతులేని నిర్లక్ష్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు గురుకులాల నుండి పారిపోయే పరిస్థితికి కారణమెవ్వరని ప్రశ్నించారు.?

## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

(మొదటి పేజీ తరువాయి)

9:58 గంటలకు పీఎస్ఎల్‌వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ–60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్–01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్–02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా–3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ–59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా–3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.

## అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్య నాదెళ్లకు తెలిపారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందని, హైదరాబాద్‌తోపాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెంచుతూ పోతున్నందుకు సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌ను టెక్నాలజీ డొమైన్‌లో ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలిపివేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారిస్తున్న ఏఐ, Gen AI, క్లౌడ్‌తో సహా వివిధ సాంకేతిక అవసరాలకు అనుగుణమైన వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మైక్రోసాఫ్ట్ మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సత్య నాదెళ్లకు విజ్ఞప్తి చేశారు.

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు తాము చేస్తున్న కృషిని సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులతో చర్చలకు కేంద్రం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

## కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

(మొదటి పేజీ తరువాయి)

గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ.. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్‌టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది. కుంభమేళా టూర్ ప్యాకేజీలో 8 రోజుల (7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్‌లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్‌కు అవకాశం ఉంటుంది.

## మన్మోహన్ సింగ్ సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. ఉన్నతస్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించే వారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని.. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్‌తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు.

## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహా కుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలుఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేమ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది. సుమారు 3200 ఎకరాల నదీ స్థలంఆక్రమణకు గురైంది. కానీ ఆ స్థలాన్ని తిరిగి చేజిక్కించుకున్న ప్రభుత్వం దాదాపు 4 వేల హెక్టార్లలో ఏర్పాట్లు చేస్తున్నది. ఆర్థిక లావాదేవీలు స్మూత్‌గా సాగేందుకు అనేక ప్రాంతాల్లో బ్యాంకులు, ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేస్తున్నారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు.

ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

## విమానయానాలకు చీకటి నెల డిసెంబర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్ వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్‌గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు.

### డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి

డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. విదేశీ ప్రయాణికులతో వెళుతున్న ఓ బుల్లి విమానం ఆదివారం దక్షిణ బ్రెజిల్ టూరిస్ట్ సిటీ గ్రామాడోలోని దుకాణాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో పది మంది ఉండగా.. వారంతా ప్రాణాలు కోల్పోయారు. క్రిస్మస్ పండుగకు కొద్ది రోజుల ముందు ఈ ఘటన జరిగింది. అందరూ పండుగ కోసం ముస్తాబవుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది. ఇక అదే రోజుటర్కీలో కూడా ఇలాంటి ప్రమాదమే సంభవించింది.

వైద్యులతో బయల్దేరిన అంబులెన్స్ హెలికాప్టర్ ఘోర ప్రమాదానికి గురైంది. రోగిని తీసుకొచ్చేందుకు టేకాఫ్ అయిన హెలికాప్టర్ హాస్పిటల్ భవనాన్ని ఢీకొట్టి, కుప్పకూలింది. అందులో ఉన్న ఇద్దరు పైలట్లు, ఒక డాక్టర్, ఒక ఆరోగ్య సంరక్షకుడు చనిపోయారు. టర్కీ ఆగ్నేయప్రాంతంలోని ముగ్లా నగరంలో డిసెంబర్ 22 ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. డిసెంబర్ 22న పాపువా న్యూ గునియాలో నార్త్ కోస్ట్ ఏవియేషన్ నిర్వహిస్తున్న చిన్న విమానం కూలి అందులో ఉన్న 5 మంది ప్రాణాలు కోల్పోయారు.

## మదర్ డెయిరీకి శరాఘాతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డైయిరీకి ఏటా కోట్ల రూపాయల్లో ఆదాయం కోల్పోనుంది. మదర్ డైయిరీకి ప్రధాన ఆదాయ వనరుగా యాదగిరిగుట్ట దేవస్థానానికి నెయ్యి విక్రయానికి బ్రేక్ పడుతోంది. మదర్ డైయిరీకి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. ఇప్పటికే నష్టాల ఊబిలో కూరుకుపోయిన మదర్ డైయిరీకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శరాఘాతంగా మారనుంది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రం తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతోంది. ఆలయ పునర్నిర్మాణం తర్వాత స్వామివారి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారు. సాధారణ రోజుల్లో స్వామివారిని 30 వేల మంది భక్తులు దర్శించు కుంటున్నారు. శని ఆదివారాల్లో 50వేల మంది భక్తుల స్వామి వారిని దర్శించు కుంటున్నారు. తిరుపతి లడ్డు తర్వాత రుచి శుచిలో యాదగిరిగుట్ట స్వామి లడ్డును భక్తులు అమితంగా ఇష్టపడతారు. స్వామివారిని దర్శించుకున్న ప్రతి భక్తుడు మహా ప్రసాదంగా భావించే యాదాద్రి లడ్డును కొనుగోలు చేస్తున్నారు. యాదగిరిగుట్ట ఆలయంలో ప్రతిరోజు 22వేల లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ లడ్డు తయారీకి ప్రభుత్వ రంగ సంస్థ మదర్ డైయిరీ నెయ్యిని వినియోగిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వివాదం తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ అప్రమత్తమై రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో విజయ డైయిరీ నెయ్యిని కొనుగోలు చేయాలని ఆదేశించింది. దీంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి జనవరి 1నుంచి విజయ డెయిరీ నెయ్యి సరఫరా కానుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మదర్ డైయిరీ ఏటా కోట్ల రూపాయల్లో ఆదాయం కోల్పోనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదగిరిగుట్ట, చెర్వుగట్టుతో పాటు రాష్ట్రంలోని కీసర, వేములకొండ తదితర ఆలయాలకు కొన్నేళ్లుగా మదర్ డెయిరీ నెయ్యి సరఫరా చేస్తోంది. తద్వారా మదర్ డెయిరీకి ఏటా రూ.36 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. ఇందులో ఒక్క యాదగిరిగుట్ట దేవస్థానం నెలకు 30 టన్నుల నెయ్యిని మదర్ డెయిరీ నుంచి కొనుగోలు చేస్తున్నారు. 35 ఏళ్లుగా మదర్ డైరీ నెయ్యిని వినియోగిస్తున్నామని, ఇందుకు గాను దేవస్థానం ఏటా రూ.18 కోట్ల వరకు చెల్లిస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుండి విజయ డైయిరీ నెయ్యిని వినియోగిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న మదర్ డైయిరీ.. ప్రభుత్వ నిర్ణయంతో మరింత చతికిలపడే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ– రంగారెడ్డి జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న నార్మల్ మదర్ డైయిరీలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రైతులే ఉన్నారు. జిల్లాలో 24 చిల్లింగ్ సెంటర్లు ఉండగా, 435 సొసైటీల ద్వారా సుమారు 45 వేల మంది రైతులు రోజూ సగటున లక్ష లీటర్ల పాలు పోస్తున్నారు. మదర్ డైయిరీకి వేల లీటర్ల పాలు పోసి ఉపాధి పొందుతున్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ గడిచిన 40 ఏళ్లుగా కొనసాగుతోంది. ప్రైవేట్ డైయిరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చినా రైతులు మదర్ డైయిరీని కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంలో యాదగిరిగుట్ట, చెరువు గుట్టు దేవాలయాలను మినహాయించాలని రైతులు కోరుతున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ప్రతి నెలా 30 టన్నుల నెయ్యి మదర్ డైయిరీ సరఫరా చేస్తుంది. ఇది డెయిరీకి అతిపెద్ద ఆదాయ వనరుగా ఉంది. లడ్డూ ప్రసాద తయారీలో వినియోగిస్తున్న మదర్ డైయిరీ నెయ్యి స్వచ్ఛమైనదేనని, ఎలాంటి కల్తీ లేదని స్టేట్ ఫుడ్ లేబొరేటరీ రిపోర్ట్ ఇచ్చింది. కాగా యాదగిరిగుట్టకు గత 40 ఏళ్లుగా మదర్ డెయిరీనే నెయ్యి సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ కాంట్రాక్ట్ మార్చి 2025 వరకు ఉంది. ఈ నేపథ్యంలో గుట్టకు మదర్ డెయిరీ నెయ్యినే సరఫరా చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

మదర్ డైయిరీలో యాదాద్రి జిల్లా రైతులే అత్యధికంగా ఉన్నారని, రైతుల ప్రయోజనం కాపాడేందుకు తాము ప్రయత్నిస్తున్నామని నేతలు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం నుంచి యాదగిరిగుట్టను మినహాయించేలా ప్రయత్నిస్తామని నేతలు చెబుతున్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన చిలుకూరు గ్రామం

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### చిలుకూరులో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### నరసింహ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు

**మొయినాబాద్ డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులు చిలుకూరు గ్రామ ప్రజలందరిపై ఉండాలని మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్ ముదిరాజ్ అన్నారు ఆయన ,కుమారుడు అయ్యప్ప స్వామి మాల దరించడంతో ఆయన నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ చేయించడం నా పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు సోమవారం ఆయన నివాస ఆవరణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ చిలుకూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపతో గ్రామ ప్రజలంతా చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప మాలధారణతో కఠోర దీక్షలు చేస్తున్న అయ్యప్ప స్వాములకు



మణికంఠుడి ఆశీస్సులు ఉండాలని ఆయన వేడుకున్నారు. అదేవిధంగా అయ్యప్ప దీక్షలు సఫలీకృతం కావాలని, అయ్యప్ప స్వాములు కోరుకున్న కోరికలు నెరవేరాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహా పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారం పెట్టడం జరిగింది ఈ మహా పడిపూజలో గౌడ సంఘం అధ్యక్షుడు సుభాష్ గౌడ్,మాజీ మత్స్యకార సంఘం అధ్యక్షుడు యాదయ్య, బిజెపి సీనియర్ నాయకుడు సంఘం అధ్యక్షుడు దర్గ నరేందేర్,రాములు బాగయ్య గౌడ్, ముదిరాజ్, గిరిధర్ ,విట్టల్ గౌడ్ నాగభూషణం చారి పాండు , జొన్నాడా యాదయ్య ,మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి,దాస్ గౌడ్, నరసింహ ముదిరాజ్ బిజెపి విలేజ్ అధ్యక్షుడు యాదగిరి, మల్ రెడ్డి , మహేష్ చారి మధుసూదన్ రెడ్డి మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జెసిబితో పిచ్చి చెట్లను తొలగిస్తున్న యువకులు, గ్రామ పెద్దలు

**మొయినాబాద్, డిసెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):** కట్టమైసమ్మ కట్టకు ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను, మొక్కలను తొలగించడానికి యువకులు నడం బిగించారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో గల పెద్ద చెరువు మీద ఉన్న కట్టమైసమ్మ ఆలయం సమీపంలో చెరువు కట్ట మీద ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను, పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో తొలగించారు.కట్ట మీద ఉన్న గడ్డిని డోజర్ సహాయంతో తొలగించారు. చెరువు కట్టకు మొరం పోసి వెడల్పు చేయడానికి గ్రామ యువకులు నడుం బిగించారు.కట్ట మీద ఉన్న మైసమ్మ ఆలయంను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే గత ఏడాది నుంచి ప్రతి అమవాస్యకు అన్నప్రసాద కార్యక్రమంను కొనసాగిస్తున్నారు. అన్నప్రసాదం ఏర్పాటు చేయడానికి ప్రతి



అమవాస్యకు దాతలు కొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. అన్నప్రసాద కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి దేవాలయం అభివద్ధిలో అందరు భాగస్వాములు కవాలని గ్రామ యువకులు కోరుతున్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని యువకులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.కార్యక్రమంలో గ్రామ యువకులు గుమ్మళ్ల సీతారాంరెడ్డి, బొబ్ర జగన్, యాలాల గౌతంరెడ్డి, పోతుల ప్రభుయాదవ్,కొంగరి నారాయణరెడ్డి, ఈగ మహేష్రెడ్డి, ఈగ వెంకట్రెడ్డి, యాలాల బల్వంత్రెడ్డి, మేకల మైసయ్య, పాషం పోలెండ్, బుర్గం శంభుయాదవ్, దుర్గం సాయియాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై చెత్త వేస్తున్న వ్యాపారికి
# రూ.3 వేల జరిమానా

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వ్యాపారస్తులు రోడ్లపై అడ్డగోలుగా చెత్త వేస్తే జరిమానాలు తప్పవని సర్కిల్ సిబ్బంది స్పష్టం చేశారు. అరాంఘర్ చౌరస్తా బృందావన్ హొటల్ వద్ద చెత్తను రోడ్డుపైనే వేస్తున్నాడంతో గుర్తించిన అధికారులు జరిమానా విధించారు. జరిమానా పత్రాన్ని నిర్వాహకుడు ఓలం అలీ ఖాన్ కు అందించి రూ.3 వేలను వసూలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్‌లో
# పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర స్పష్టం చేశారు.



సోమవారం కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ వినాయక నగర్ కాలనీ, 16 వ డివిజన్ లక్ష్మీ నగర్, ఐదవ డివిజన్ సాయి హర్ష కాలనీలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర స్వయంగా ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తులను సర్వే చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా అందించేందుకు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వేను నిర్వహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ నరేందర్ రెడ్డి, పూర్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ఎలాంటి తారతమ్యం లేకుండా అభివృద్ధి

### - డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు రంగారెడ్డి కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఇతర కాలనీలలో డ్రైనేజీ రోడ్డు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిష్కరించాలని ఆయా కాలనీల వాసులు కోరారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం



డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక వస్తువులను కల్పించేందుకు పనిచేస్తున్నామని అన్నారు. ఏ వార్డులోనైనా ఎలాంటి తారతమ్యం లేకుండా పనులు జరుగుతున్నాయని వివరించారు. అభివృద్ధికి వెనుకడుగు వేయకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి దేవాలయ
# అభివృద్ధి చేసుకుందాం

**మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి 2 లక్షల విరాళం అందించిన సురకంటి ఆనంద్ రెడ్డి**

**మొయినాబాద్ డిసెంబర్ 30 ( వార్తా వేదిక సూర్య):** దేవాలయ అభివృద్ధి చేసుకునేందుకు అందరం కలిసి చేసుకుందామని శంకరపల్లి మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన భక్తుడు సురకంటి ఆనంద్ రెడ్డి అన్నారు సోమవారము మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రెండు లక్షలు విరాళంగా షెడ్డును వేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల జనవరిలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ బ్రహ్మోత్స వాలు జనవరి 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుం దన్నారు ఇందుకోసం మండలం జిల్లాలోని భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు భక్తులందరూ పాల్గొని సహకరించాలని ఆలయ చైర్మన్ సంగేరి మల్లేష్ కోరారు ఈ కార్యక్రమంలో



ఆలయ వైస్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఆనంద్ రెడ్డి కుటుంబ సభ్యులు కు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు .



# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పడిపూజ కన్నుల పండగగా జరగడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగస్వామిగా చేయడం సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారి కరుణ, కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ యాదవ్ గురు స్వామి, మహేందర్ రెడ్డి, మల్లేష్, శేఖర్, యాదిరెడ్డి, రాజు, రైమ్స్ శ్రీకాంత్, లడ్డు యాదవ్, ధర్మయ్య, హేమంత్, శ్రీశైలం, రవి, సన్నిధానం స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో ప్రభుత్వ విద్యార్థులను ప్రోత్సహించాలి

### - మండల విద్యాధికారి శంకర్‌నాయక్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ప్రతిభను మరింత పెంపొందిస్తాయని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో రాజేంద్ర నగర్ మండలానికి చెందిన పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం, మండల ఫోరం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శంకర్ నాయక్ హాజర య్యారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లా డుతూ.. భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు ఇప్పటినుంచి విద్యార్థులను సంసిద్ధం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ మేరకు ఫోరం చూపిన తెగువ మరువలేనిదని వివరించారు. ఈ పరీక్షను ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహించి వివిధ మాధ్యమాలపరంగా జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఆంగ్ల మాధ్యమం విభాగంలో కార్తీక్, ఆదిత్య కుమార్, రాగ భవ్య జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. తెలుగు మీడియంలో రాజ్ కుమార్, భువనేశ్వరి, శివ, త్రివేణిలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ప్రధాన కార్యదర్శి ఏ.జంగయ్య, మండలం సాంఘిక శాస్త్ర



ఫోరం కన్వీనర్ ఆర్.అనురాధ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, ప్రభాకర్, సీతయ్య, రేణుకా, జనార్ధన చారి, సిహెచ్ అంజయ్య, జోత్స్న, ప్రసన్న లక్ష్మి, రాజు, భారతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు శివరాంపల్లి ఉపాధ్యాయులు సిహెచ్ అంజయ్య డొనేట్ చేసిన బహుమతులు ప్రధానం చేశారు.




# వేడుకల పేరుతో ప్రజాజీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు..


### - నాగోల్ సిఐ సూర్యనాయక్



**ఎల్ బి నగర్,30 డిసెంబర్, వార్త వేదిక సూర్య:** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమా దాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని నాగోల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూర్యనాయక్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా పోలీస్ యంత్రాంగం మొత్తం పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12. 30 గంటల వరకు పూర్తి కావాలని తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు, డీజేలు నిషేదించినట్లు రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దన్నారు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కూలి డబ్బుల విషయంలో జరిగిన
# దాడిలో యువకుడు మృతి




**గండిపేట్, టవార్త వేదిక సూర్య) :** కూలి డబ్బులు విషయంలో జరిగిన ఘర్షణలో యువకుడు చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుద్వేల్ ప్రాంతానికి చెందిన సాయికుమార్ శ్రీనివాసు వద్ద పనిచేస్తున్నాడు. రూ.500 శ్రీనివాస్ సాయికుమార్ కు చెల్లించాల్సి ఉంది. అదే విషయమై ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో ఇద్దరు గొడవపడ్డారు. ఆవేశంతో శ్రీనివాస్ పక్కనే ఉన్నారు. డ్రైనేజీ మ్యాన్ హోల్ పైప్ తో సాయికుమార్ తలపై బాధడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేఎంసీలో చెత్త సేకరణకు ప్రత్యేక చొరవ

### - కమిషనర్ శరత్చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యనికి పెద్దపీట వేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ కిస్మత్పూర్, ప్రధాన రహదారి 21 డివిజన్ చెరువు ప్రధాన రహదారిపై జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. 22వ డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర



మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో చెత్త సేకరణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఈ మేరకు సిబ్బందికి పలు అంశాలపై సూచనలు చేయడం జరిగిందని వివరించారు. ప్రజలు చెత్త సేకరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు జగన్, మోహన్ రావు, నరేందర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టినాగులపల్లి మొద్దు ధర్మపురి ముదిరాజ్, దార వెంకటేష్ లు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు రాసూరి లలిత, పరమల మల్లేష్ యాదవ్, ఎం నిఖిల్ రెడ్డిలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు మంజూరయ్యాయి. ఈ మేరకు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్



చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్లు వరమని అన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఎవరికీ ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, రసురి చంద్రయ్య, మందుముల వెంకట్ రెడ్డి, పార్మల మధు యాదవ్, భాపన్ సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## సుద్దాల జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఆర్ఓ జలజ కుమారి

**గుండాల, వార్త వేదిక సూర్య డిసెంబర్ 30:** గుండాల మండలం సుద్దాల గ్రామంలో జడ్పీ హై స్కూల్ లో సోమవారం ఎం ఆర్ ఓ జలజ కుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి ఫుడ్ సేఫ్టీ భోజనశాలను పరిశీలించడం జరిగినది.

గ్రామంలోని పాఠశాలలను ఎం ఆర్ ఓ జలజ కుమారి ఆకస్మిక తనకి నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం వసతులు అందుతున్నాయా లేదా అని ఆమే ఆరా తీశారు.

ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సెలబస్ పూర్తి, వంటకాలను సమృద్ధిగా, రుచిగా ప్రతిరోజు నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి, ప్రతిరోజు ప్రభుత్వం ఇచ్చిన మెనూప్రాకారమే అమలు చేయాలని అలా చేయని యెడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. క్రమ శిక్షణలో చదువులో విద్యార్థినీ విద్యార్థులు ముందంజలో ఉండేలా మీ వంతు ప్రయత్నం చేయాలని ఆమె వారికి తెలియజేశారు.





అదేవిధంగా అక్కడే విద్యార్దులతో కలిసి భోజనము చేస్తూ, వారికి విద్య యొక్క గొప్పతనమును వివరించి చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి రావాలి అని మంచి మాటలు చెప్పారు. ఈ కార్యక్రమంలో

ఆర్ ఐ అనసూర్య,సుష్మ,ప్రసన్న,బత్తిని మహేష్ గౌడ్, నాగేష్, ఉపాధ్యాయులు అమర్, రాఘువేందర్,ఆశ వర్కర్లు కాసం శోభ, రమ,తదితరులు పాల్గొన్నారు.


## హాస్టల్ విద్యార్థుల కంప్యూటర్ ప్రింటర్ మాయం చేసిన

# వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట: డిసెంబర్ 30(వార్తా వేదిక సూర్య):** స్థానిక బాలికల ఎస్సీ వసతీ గృహంలో ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్, ప్రింటర్, తరలించి మాయం చేసిన హాస్టల్ వార్డెన్ రాజాలు బాయిపై చర్య తీసుకోవాలని ఈ విషయంపై తగు విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ ను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి బాలికల వసతి గృహంకు అందజేసిన కంప్యూటర్లు, ప్రింటర్ సామాగ్రిని 12వ తేదీన కారులో ఇంటికి తరలించుకొని మాయం చేసి విద్యార్థులకు నాణ్యమైన అవకాశాలు అందకుండా చేస్తున్న వార్డెన్‌పై అధికార యంత్రాంగం కఠినమైన చర్య తీసుకోవాలని అన్నారు.

గతం నుండి విధులకు సక్రమంగా హాజరు కాకుండా హాస్టల్లో ఉన్న వస్తువులని వంట వస్తువులు విద్యార్థులకు ఇచ్చే వస్తువులు కూడా మోసుకెలుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను విద్యార్థులకు అందకుండా చేస్తుందని ఆరోపించారు. స్థానికంగా ఉండకుండా విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్న ఎక్కువ చూపిస్తూ అవినీతికి పాల్పడుతుందని గతంలో వంట చేసే మిక్సీ



కూడా తీసుకెళ్లిందని విద్యార్థులు చెప్పారని అన్నారు.వార్డెన్ ని వెంటనే సస్పెండ్ చేసి తగు విచారణ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మేకల శివకుమార్,బత్తిని సందీప్ కుమార్, గట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాయిగూడెం-చిట్యాల దారిని ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

**రామన్నపేట, డిసెంబర్ 30(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం నుండి చిట్యాల వెళ్లే మార్గంను కబ్జా చేసి,మురుగు వ్యర్థ నీటితో పరిసర ప్రాంతాలను కలుషితం చేసిన వారిపై రెవెన్యూ అధికారులు చర్య తీసుకొని బాటను కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య డిమాండ్ చేశారు.

సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో హరిహరపుత్ర రైస్ మిల్ వెనకాల మూసుకుపోయిన కొమ్మాయిగూడెం-చిట్యాల రహదారిని గ్రామ నాయకత్వంతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ఏర్పాటు నుండి తరాతరాలుగా కొమ్మాయిగూడెం గ్రామం నుండి చిట్యాల,నల్లగొండ జిల్లా కేంద్రం వెళ్లే ప్రజలకు ప్రధాన రహదారిగా ఉండి సేవలందిస్తున్న బాటను అర్ధాంతరంగా మూసివేయడంతో పరిసర గ్రామాల ప్రజలు రామన్నపేట నుండి తిరిగి రావాల్సి వస్తుందని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఈ ప్రాంతంలో సుమారుగా గ్రామ రెవెన్యూ వ్యవసాయ భూములు 200 ఎకరాల రైతులకు సేవలందిస్తున్నది.ఈ బాటను హరిహరపుత్ర రైస్ మిల్లు యాజమాన్యం భూమిని కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని బాటను బంద్ చేసి రైతులను, గ్రామస్తులను పోలీవ్వ కుండా ఇబ్బందులకు గురి జరుగుతుందన్నారు.

రైస్ మిల్లు నుండి వచ్చే వ్యర్థ మురికి నీటిని అలాగే వదిలేయడంతో పెద్ద మురికి కోపంగా మారి చుట్టూరా ఉన్న



బావులు, భూగర్భ జలాలు కలుషితంగా మారి తీవ్రంగా రైతులపై, పశువులపై, గొర్రెలు,మేకలపై ప్రభావం చూపుతుందన్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు పరిశీలన చేసి ఇట్టి విషయంపై తగు విచారణ జరిపి గ్రామ ప్రజలకు బాటను అందుబాటులోకి తీసుకువచ్చి కాలుష్యం నుండి కాపాడాలని అన్నారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,నాయకులు ఎర్ర కాటమయ్య బెల్లి మల్లయ్య,అంతటి సత్తయ్య, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర రవీందర్,తీర్వాల మల్లయ్య, శానగొండ రాము,గుణగంటి మల్లేశం,తండా సోమేశ్,జల్లెల మల్లేశం, మచ్చ నరేష్, ఆకిటి మల్లేశం మన్యం శీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్-హైదరాబాద్ హైవేపై అండర్‌పాస్

# నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

### స్పందించకపోతే హైవేను దిగ్గంధనం చేస్తాం: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ హెచ్చరిక

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 30(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటిఐ దగ్గర హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి దాటి 40 గ్రామాల ప్రజలు పోయి రావడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనిచో వేలాది మందితో హైవేను దిగ్బంధనం (సడక్ బంద్) చేస్తామని హెచ్చరించారు.

సోమవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ, పెంచికలపహాడ్, రామకృష్ణాపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ఐటిఐ ముందు నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలను నర్సింహ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు తమ ప్రయాణాన్ని రాకపోకలను భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు కొనసాగించడానికి అడ్డంగా ఉన్న జాతీయ రహదారిని దాటుతుంటె యాక్సిడెంట్స్ జరిగి తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ప్రజల అవసరాలు పెరిగి రాకపోకలు పెరిగాయని తెలిపారు. అనేక మంది రైతులు తాము పండించిన కూరగాయలను, పాల వ్యాపారులు నిరంతరం భువనగిరి పట్టణానికి తీసుకోవచ్చు సందర్భంలో విద్యార్థులు చదువు కోసం, కార్మికులు, వృత్తిదారులు పనుల కోసం రాకపోకలు ప్రయాణం కొనసాగిస్తున్నారని ఈ సందర్భంలో అండర్ పాస్ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే 25 మంది పైగా యాక్సిడెంట్స్ ప్రాణాలు పోగొట్టుకున్నారని, 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారారి లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేసుకుని పనిచేయని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం




చేపట్టాలని దీనికోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజలు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఎన్నికలప్పుడు ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవడం గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

రోడ్డు వేసినాడే నేషనల్ హైవే దాటడానికి తమ గ్రామాలకు పోయి రావడానికి ఇక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయవలసిన అవసరం, ఏర్పాటు చేయించే బాధ్యత ఆనాడు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి తెలియదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు బాధ్యత తీసుకొని అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరినారు. ఈరోజు దీక్షలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ సర్పంచ్ మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య, ప్రమాదంలో గాయపడిన బోనగిరి సోమయ్య, బోనగిరి చంద్రమౌళి, పిట్టల కృష్ణయ్య, సుబ్బురు చిన్న బీరు మల్లయ్య, జిట్టి వెంకటరెడ్డి కూర్చోగా ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల పట్టణ నాయకులు ఎదునూరి మల్లేశం, కొండా అశోక్, బందెల ఎల్లయ్య, వనం రాజు, అబ్దుల్లాపురం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, ఎండి. సలీం, దయ్యాల మల్లేశం, శాఖ కార్యదర్శిలు మచ్చ భాస్కర్, కూకుట్ల కృష్ణ, జిట్ట అంజిరెడ్డి, మాటూరి కవిత, ఆయా గ్రామాలకు సంబంధించిన చింతల బాలకృష్ణ ,జిట్టా బలవంత రెడ్డి, భువనగిరి బాలరాజు, మాటూరి ఎల్లయ్య, చింతల జమ్మయ్య, దంతూరి సత్తయ్య, సిరికొండ వెంకటేష్, ఆకుల ప్రభులింగం, మంగా పర్వతాలు, చిన్నం వెంకటేశం, సిలువేరు అశోక్, సుబ్బురు పెద్ద కృష్ణయ్య, సిలువేరు బిక్షపతి, బాల్ద రాములు, దూడల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేవారు

# జాగ్రత్త పాటించాలి : ఎస్సై జగన్

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 30 (వార్త వేదిక సూర్య) :** నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని యువతీ యువకులు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా దూరంగా ఉండి ఇండ్లలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు. వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కల్పిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాపాయా నికి గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువకులపై ఉంది బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వ స్థలాలలో మరియు రోడ్లపై నిలబడి మద్యం సేవిస్తే వారికి చట్టపరమైన నేరస్తులుగా గుర్తించి శిక్షించడం తప్పుదని హెచ్చరించారు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మైనర్లు వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని మంచి మార్గంలో నడిపించాలని ఎస్సై జగన్ తెలిపారు.



## మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో

# మధ్యాహణం భోజనం తనిఖీ

**ఆత్మకూర్ ఏం డిసెంబర్ 31వార్త వేదిక సూర్య:** మండలం లోని మొరిపిరాల గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేక అధికారి గిరి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి భోజనశాలను పరిశీలించడం జరిగినది



అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం వసతులు అందుతున్నాయా లేదా తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయు లతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందేవిధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలొ ప్రధానోపాధ్యాయులు స్ పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయలు ఎం బాలరాజు, కే శ్రీనివాస్ రెడ్డి, ఎం సౌమ్య బాల, జి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ డైరెక్టర్ ను సన్మానించిన

# నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు

**వలిగొండ, డిసెంబర్30: వార్తా వేదిక సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ లో చేసిన సేవలను గుర్తించి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా తిరుపతయ్యను నియమించారు ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన డైరెక్టర్ గా ఎన్నికైన



సందర్భంగా తిరుపతయ్యకు ఘనంగా సన్మానం చేశారు అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో భువనగిరి ఎమ్మెల్యే నాయి బ్రాహ్మణులు గుర్తించి మార్కెట్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వలి పట్టణ అధ్యక్షులు నాగేల్లి పాండు ఉపాధ్యక్షులు నాగేల్లి నగేష్ నాగెల్లి కృష్ణ సంఘం సభ్యులు నాగేల్లి ప్రభాకర్ రాచమల్ల విజయ్ జంపాల చంద్రయ్య నాగేల్లి సత్యనారాయణ కడారి దయాకర్ రాచమల్ల ప్రభాకర్ రాచమల్ల వినోద్ జంపాల మధు దడిపల్లి సతీష్ రాచమల్ల పాండు జంపాల భార్గవ్ రాచమల్ల గణేష్ రాచమల్ల మహేష్ రాచమల్ల దినేష్ నాగేల్లి భాను మొగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలించిన

# తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి

### విద్యార్థులతో కలిసి భోజనం

**వలిగొండ, డిసెంబర్ 30(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని అరూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నా



భోజన పథకాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేసి తాహసిల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన మధ్యాహ్నా భోజనాన్ని విద్యార్థులకు అందచేస్తున్నారని అంతే కాకుండా పాఠశాలలో పరిశుభ్రత పాటిస్తున్నారని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను మధ్యాహ్నా భోజన కార్మికులను ఆయన అభినందించారు

# నారాయణపుర్ ఎస్సీ హాస్టల్లో కలెక్టర్ నిద్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించడం జరిగింది.వంట తయారు చేసే విధానాన్ని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు.రోజు వారి మెనూచార్ట్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, స్టోర్ రూం లో ఉన్న కందిపప్పు, బియ్యం , చింతపండు, కారం, ఉప్పు, గుడ్లు, కూరగాయలు తదితర వంట సరుకులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.

విద్యార్థులు ఉండే గదులను, క్లాస్ రూమ్‌లను పరిశీలి ంచారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటించారు.మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. నాసిరకం బియ్యం,కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, నాణ్యమైన సరుకులు మాత్రమే వాడాలని నాణ్యమైన సరుకులు వాడని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో నిరక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చిన ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఎక్కువ కాలం నిల్వ ఉంచిన , పురుగుపట్టి తేది అయిపోయిన సరుకులను ఉపయోగించరాదని, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వంటకు వాడే నీటిని ట్యాంక్ నుండి వాడుతున్నారా లేదా ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నుండి నీటిని వాడుతున్నారా అని ఆరా తీశారు..

అనంతరం విద్యార్థులతో భోజనం చేస్తూ వారి విద్య విధానంలో ఎదురవుతున్న సమస్యలు , వాటి పరిష్కారానికి కావలసిన సలహాలు ,సూచనలు విద్యార్థులకు వివరించారు.విద్యార్థులతో మమేకం అయ్యి వారి అభ్యాసన సామర్థ్యాలను రాబట్టారు .ఈ సంవత్సరం 10/10 జిపిఏ సాధించాలని విద్యార్థులకు కలెక్టర్



సూచించారు. ఉపాధ్యాయులు సిలబస్ ను సకాలంలో పూర్తి చేయాలనీ, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు.పదవ తరగతిలో ఈసారి 100% ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. .విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు.మంచిగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చుని విద్యార్థులకు కలెక్టర్ హిత బోధ చేశారు.

మీ తల్లిదండ్రులు మీమీద ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని వారి కలలను నిజం చేసి భవిష్యత్తులో మంచిగా సెటిల్ అవ్వాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు చదువు అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల కూడా అలర్ట్‌గా ఉండాలన్నారు. తల్లి దండ్రులకు దూరంగా ఉంటూ చదువుతున్న నిరుపేద విద్యార్థులను మన బిడ్డలుగా భావించి వారిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తించాలన్నారు.



సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.

నాణ్యత ప్రమాణలను పాటిస్తూ, మంచి రుచి కరమై భోజనం పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డెన్‌లు తప్పనిసరిగా హాస్టల్ లోనే ఉండాలన్నారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు 15 సైకిళ్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల తాసిల్దార్ శ్రీను,వార్డెన్ సుధాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## స్వర్ణోత్సవాలకు మాజీ ఎంపీ బూర, వాసవి గ్రూప్ చైర్మన్‌లకు ఆహ్వానం

భూదాన్ పోచంపల్లి , డిసెంబర్ 30(వార్తా వేదిక సూర్య):

పట్టణ కేంద్రంలోని పాండురంగ స్వామి భజన మండలి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 4,5,6తేదీలలో నిర్వహించనున్న భజన మండలి స్వర్ణోత్సవాలకు మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్, హైదరాబాద్ వాసవి గ్రూప్ చైర్మన్ ఎర్రం విజయ్ కుమార్ ,డైరెక్టర్ ఇబ్రహీంపట్నం చంద్రశేఖర్ లను సోమవారం హైదరాబాదులో భజన మండలి ప్రతినిధులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు, ఆహ్వాన పత్రికలనుఅందజేశారు. సర్వోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు భోగ స్వామి, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ , భజన మండలి సభ్యులు సిద్ధేష్ తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత మృతి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలం దేష్ముఖి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి జనగామకు చెందిన నర్ర నాగరాజు వడ్డ రి వికలాంగుడు (కంప్రెసర్) పని నిమిత్తం 13 సంవత్సరాల క్రితం దేశముఖి గ్రామానికి వచ్చి నివసిస్తూ జీవన కొనసాగిస్తున్నాడు . గత ఏడేండ్ల కిందట నర్ర మాధవితో వివాహం జరిగింది . ఇతనికి రెండేళ్ల బాబు 10 నెలల కుమారుడు కలరు. ఇంట్లో భార్యాభర్తల మధ్య



తరచుగా గొడవలు జరుగుతుండేవి .సోమవారం మధ్యాహ్నం సమయంలో భర్త అత్త కూలిపనికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంట్లో ఉన్న రెండేళ్ల బాబుని బయటకు వెళ్లి ఆడుకోమని చెప్పింది. 10 నెలల కుమారుడు ఇంట్లోనే ఉన్నాడు. తలుపుకు గడియ పెట్టుకుని దూలానికి ఉరి వేసుకుని మృతి చెందింది . బయట ఉన్న బాబు గమనించి సమీపంలోని మామకు అమ్మ చనిపోయిందని తెలిపారు . ఇరుగు పొరుగు వారు గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా మాధవి ఉరివేసుకొని విగత జీవిగా కనిపించింది . ఈ విషయమే పోలీసులకు సమాచారం అందించగా స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామ నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## మంచి కోసం నూతన సంవత్సరాన్ని ఆహ్వానిద్దాం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 30(వార్త వేదిక సూర్య) :




మంచి కోసం నూతన సంవత్సరాన్ని ఆహ్వానించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31 పేరుతో తాగాలి తాగి ఊగాలని మనస్తత్వంలో యువత మద్యం మత్తుతో బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూ ఇయర్ పేరుతో యువత మితిమీరుతున్నారని కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవాలని సూచించారు. డ్రంక్ డ్రైవ్. టెస్ట్ లు పట్టణాలకే పరిమిత కాకుండా గ్రామాలలో రోడ్లపై నిర్వహించాలని , గంజాయి డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

### - అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 30(వార్త వేదిక సూర్య) :

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4,సంక్షేమ శాఖ 3,జిల్లా పంచాయితీ శాఖ



3, హౌసింగ్ 2, ల్యాండ్ సర్వే 2,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ,పోలీస్,విద్య శాఖకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## భువనగిరి విశ్వకర్మ ముద్దుబిడ్డ వెల్దుర్తి రంగయ్యకు ఘన నివాళులు

యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భువనగిరి పట్టణ వాస్తవ్యులు. విశ్వకర్మ, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు కీర్తిశేషులు వెల్దుర్తి రంగయ్య సంతాప సభ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాల చారి ఆధ్వర్యంలో సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీరు పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలచారి మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా రాష్ట్ర, జిల్లా, పట్టణ స్థాయిలో, విశ్వకర్మ సంఘానికి, స్వర్ణకార సంఘానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రంగయ్య గారు లేని లోటు ఎవరు పూడ్చలేరని పేర్కొన్నారు. విశ్వకర్మ జాతి అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పాటుపడ్డాడని పేర్కొన్నారు. స్వర్ణకారులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా నిలదొక్కుకోవాలని యువతను ప్రోత్సహించారని పేర్కొంటూ ఘనంగా నివాళులర్పించారు. జిల్లా స్వర్ణకారసంఘం ఉపాధ్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వర్లు చారి మాట్లాడుతూ భువనగిరి పట్టణ స్వర్ణకారులకు, విశ్వకర్మ జాతికి ఆయన మార్గదర్శకుడు అని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా క్రమశిక్షణ అలవర్చుకుని జీవితంలో పాటించి ఆదర్శనీయంగా సామాజిక సేవ చేసి నిబద్ధతగల జీవితాన్ని సంపూర్ణం చేసుకున్నాడని నివాళులర్పించారు సంఘము. జిల్లా స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారులు సొల్లేటి గోవర్ధన చారి మాట్లాడుతూ రంగయ్య గారి జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. ఆయన విశ్వకర్మ జాతికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డ అని పేర్కొన్నారు. భువనగిరి విశ్వకర్మ జాతి ఒక మార్గదర్శకున్ని పెద్దదిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మ జాతి బిడ్డ కు ఉండవలసిన లక్షణాలైనా కట్టు, బొట్టు, మాట, పలకరింపు, స్నేహ తత్వం, వివాదరహితం ఇటువంటి మంచి లక్షణాలు అన్ని కలగల్సి ఉండి అందరికీ ఆదర్శంగా తమ జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నాడని అన్నారు. 50 ఏళ్ల క్రితం విశ్వకర్మ పెద్దలు పేద విశ్వకర్మ పిల్లల సేవ కోసం సంపాదించిన ఆస్తులను వెల్దుర్తి రంగయ్య ఆధ్వర్యంలో సభ్యులందరూ కంటికి రెప్పలా ఎటువంటి స్వార్థం లేకుండా కాపాడి ఈరోజు కోట్ల రూపాయల ఆస్తులను నిలబెట్టారని తెలిపారు. పేద విశ్వకర్మజాతి విద్యార్థులకు స్కాలర్షిప్లు, పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయించి విశ్వకర్మ సంఘం జాతిఅభివృద్ధికి పాటుపడుతుందని మనోధైర్యాన్ని కల్పించారు అన్నారు. కుటుంబ సభ్యులు విశ్వకర్మ సంఘాలు ముందుకు వచ్చి ఆయన పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. టి పి సి సి డెలిగేట్ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ కీర్తిశేషులు రంగయ్య భువనగిరి పట్టణంలో స్వర్ణకార సంఘం విశ్వకర్మ సంఘానికి సేవ చేశారు అని అన్నారు. యువతను ఎప్పటికప్పుడు ప్రోత్సహించి రాజకీయంగా మనవారు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించే వారిని అన్నారు. ఆయన లేని లోటు ఎవరు తీర్చలేని పేర్కొన్నారు. పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేంద్రాచారి మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో స్వర్ణకారులకు రంగయ్య చేసిన సేవలు అమోఘమని ఆయన



చేపట్టిన ప్రతి కార్యక్రమం ద్వారా ఈనాడు పట్టణ స్వర్ణకారులు ఎంతో లబ్ధి పొందారని పేర్కొన్నారు. సంఘ భవనం, స్వర్ణకారుల కాంప్లెక్స్ నిర్మాణం కావడానికి ఆయన పాత్ర ప్రధానమైనది అన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రతి ఒక్కరు ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు స్వర్గ రంగయ్య కుమారులకు కండువాలు కప్పి రంగయ్య ఫోటోతో ఉన్న మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆయన కుమారులైన వెల్దుర్తి హరినాథ్, రఘునాథ్, గోపీనాథ్, శ్రీనాథ్, విశ్వకర్మ సంఘ ట్రస్ట్ శాశ్వత సభ్యులు కేమోజు అంజయ్య సార్, తంగళ్ళపల్లి సార్ ,జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు తంగేళ్లపల్లిసతీష్, శ్రీకాంత్, రాజేష్ చారి,పట్టణ స్వర్ణకార సంఘ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్, రంగయ్య కూతుర్లు అల్లుళ్లు మనువలు, మనవరాలు, కుటుంబ సభ్యులు బంధు వర్గం ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## న్యూయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : మోటకొండూరు ఎస్సై పాండు

- మైనర్లు వాహనాలు నడపడం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి
- ఒంటి గంటలోపు వేడుకలు ముగించుకోవాలి, తరువాత బయట కనిపిస్తే చర్యలు తప్పవు
- ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కేసులు నమోదు చేస్తాం
- మండల ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

మోటకొండూరు,డిసెంబర్ 30(వార్తా వేదిక సూర్య):

నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మోటకొండూరు ఎస్సై పాండు అన్నారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పోలీసు శాఖ తరుపున పౌరులందరికి,ముందస్తు నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు,బైకులు,కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా,నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది.కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం,ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను




అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము.

అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా,లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంతున్నామని తెలిపారు.




## ఎర్రజెండాలతో కదం తొక్కిన కామ్రేడ్స్

### సంస్థాన్‌లో సిపిఐ కార్యకర్తల ఉత్సాహభరితం

సంస్థాన్ నారాయణపురం, వార్త వేదిక సూర్య, డిసెంబర్ 30

నల్లగొండలో జరిగే ఎటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వసంతాల సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలతో ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ వీధుల గుండా తిరుగుతూ జయప్రదం చేయండి సిపిఐ బహిరంగ సభను అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు .

నెత్తురు చిందించి ప్రాణాలు సైతం ధారపోసి ఎర్ర జెండాకు వంద సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా కమ్యూనిస్టు అమరవీరుల త్యాగాలను వెలకట్టలేని రోజు ఆ త్యాగాల పునాదుల మీదనే నేడు అన్ని వర్గాల ప్రజలకు బడుగు బలహీన వర్గాల వారికి స్వేచ్ఛ సమానత్వం కల్పిస్తూ సాగుతున్న ఉద్యమానికి కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతుంది జనగాం చిల్లాపురం లచ్చమ్మ గూడెం గుడిమల్కాపూర్ అల్లం దేవి చెరువు కోతూలాపురం రాచకొండ శే రిగూడెం కార్యకర్తలు ఈ కార్యక్రమంలో 500 మంది ఉత్సాహంతో సొంత డబ్బులతో నల్లగొండకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనబోని గాలయ్య. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ సహాయ కార్యదర్శి చిలివేరు అంజయ్య మాజీ గ్రామ శాఖ కార్యదర్శి వీరమల్ల యాదయ్య పల్లె మల్లారెడ్డి పందుల యాదగిరి సింగపంగా రమేష్ సింగపంగా మల్లయ్య ఈద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు

**దేవరకొండ డిసెంబర్ 30 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు కొండమల్లేపల్లి మండల కేంద్రం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనముగా నిర్వహించడం జరిగింది. విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ అన్నారు

సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఒకేషనల్ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా



ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగు చేయలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ యస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందన్నారు. కావునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికీ RTF,MTF పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయి అని అన్నారు. లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఇద్ది రాములు, కొర్ర దినేష్, రామావత్ శరత్, రోహిత్ గదేపాక పూజ మంజుల నందిని సరస్వతీ చరణ్ వెంకటేష్ మహేష్ మల్లేష్ రాహుల్ సందీప్ రాజ్ కుమార్ లయ అనూష ప్రవళిక రవళి రమ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం అందజేత

**- బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమేష్ నాయక్**

**దేవరకొండ డిసెంబర్ 30 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం కేంద్రంలో చందంపేట మరియు చిత్రియాల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారంనికి సంబంధించిన విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు బృందం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ని కోరగా వెంటనే స్పందించి పదోవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు దాదాపు మూడు నెలల పాటు అల్పా హారం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లోఅందుబాటులో చందంపేట చిత్రియల పాఠశాల హెడ్ మాస్టర్ మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు అల్పాహారం ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వి రమేష్ నాయక్ కు ప్రత్యేకంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపినారు పాల్గొన్నారు.

## వైద్యుడి దాతృత్వం...
## పాఠశాలకు లక్ష రూపాయల విరాళం

**దేవరకొండ డిసెంబర్ 30 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం కేంద్రానికి చెందిన 48 సంవత్సరాలుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వేదం ఆంజనేయ శాస్త్రి ఒక్క రూపాయితో వైద్య సేవలు అందించిన ఘనత ఆయనదే.. మండల ప్రజలు





శాస్త్రి గారు.. అయ్యగారు.. అని పిలుచుకునేవారు.. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వేదం ఆంజనేయ శాస్త్రి కొండమల్లేపల్లి పట్టణంలో లక్ష్మీ క్లినిక్ పేరుతో 1977 సంవత్సరంలో హాస్పిటల్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయితో వైద్య సేవలు అందించేవారు. అప్పటినుండి ఇప్పటివరకు మండల ప్రజలకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించి అందరి మన్ననలు పొందారు. తన భార్య వేదం అరుణ గత కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం పొందారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం విద్యార్థులకు, పేదవారికి దానధర్మాలు చేసుకుంటూ వచ్చేవారు. కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం తన అనుచరుడు కృష్ణయ్య ద్వారా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ నాగేశ్వరరావుకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు వారిని అభినందించారు. ఈ డబ్బులను 9వ తరగతి చదివే విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వాల్సిందిగ ఆయన సూచించారు.

## నల్లగొండ పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు, మంచినీళ్ళ ట్యాంకుల పనులు నాణ్యతగా చేపట్టాలి.

**జిల్లా కల్టెకర్‌ని కోరిన పట్టణ ప్రతినిధి బృందం**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు,మంచినీళ్ళ ట్యాంకుల పనులు నాణ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టరికి 1, 2, 3, 18, 19 వార్డుల తరఫున అఖిలపక్ష బృందం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2022-23 సంవత్సరం లోని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమృత స్కీం -2 క్రింది మంజూరైన 216 కోట్ల రూపాయల పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మంచినీటి



ట్యాంకుల నిర్మాణం, టియుఎఫ్ఐడిసి క్రింది మంజూరైన 55 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్ల పనులను, చారిత్రాత్మకంగా, ఆధ్యాత్మికంగా, ప్రపంచంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకున్న పానగల్లు పచ్చల సోమోశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయం, ఉదయ సముద్ర ప్రాజెక్ట్ అభివృద్ధి, శిల్పారామం, అభివృద్ధికై మంజూరైన 139 కోట్ల రూపాయలను అన్యాయంగా దారి మల్లించారని, అట్టి నిధులతో నల్లగొండ పట్టణంలో వేసే సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం ఆధ్వాన్నంగా ఉందని, వీటినైనా నాణ్యతగా పనలు చేపట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని,19, 18, 3 వార్డులో మంజూరైన పనులను బురద మయంగా ఉన్న బజార్లలో మొరం పోయడానికి, హైమాస్ట్ లైట్లను, ఎల్.ఇ.డి. లైట్ల పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరతూ విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమములో మున్సిపల్ కో-ఆప్షన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్య నారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మున్సిపల్ కౌన్సిలర్ వి. వెంకట్రెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, ముశం దశరథ, జి. కిషన్, నిమ్మనగోటి శ్రీను, పెరిక యాదయ్య, శాగంటి రాములు, పేర్ల అశోక్,బొజ్జ యాదయ్య, బొజ్జ వెంకన్న వెంకటేష్, గిరి, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్న మీడియా సంస్థలు

**ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలు తెలియకుండా సుప్రీం కోర్టు తీర్పు**

**త్వరలో జర్నలిస్టులకు మెరుగైన హెల్త్ కార్డుల జారీ**

**సోషల్ మీడియా ద్వార చాలా వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి**

**మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**




**నల్లగొండ టౌన్, డిసెంబర్ 30(వార్తా వేదిక సూర్య):**
ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలను గ్రహించకుండానే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కల్మకోలన్ శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు లేవనెత్తిన అంశాలపైన ప్రెస్ అకాడమీ చైర్మన్ కులం కుశంగా వివరించారు, , అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అధికారులతో స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను కలిపి తీర్పు ఇవ్వడం చాలా దురదృష్టకరమన్నారు. దేశంలో జర్నలిస్టులందరికి ఒకే రకమైన వేతనాలు అంటూ ఏమి లేవని అన్నారు. జర్నలిస్టుల విషయంలో వేతన వ్యవస్థ చాలా దారుణంగా ఉందని పాకిస్థాన్కంటే హీనంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. దీన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

జర్నలిస్టులకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని త్వరలో తీసుకరానున్నట్లు తెలిపారు. జర్నలిస్టుతోపాటు వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు సైతం పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా వర్తించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా అదుకోవడంతోపాటు కొంతమందికి పెన్షన్లు కూడా అందిస్తున్నామని చెప్పారు. చనిపోయిన తరువాత వచ్చే ఎక్స్ గ్రేసియా కన్నా ఆసుపత్రుల్లో ఉండి ప్రాణాలతో కొట్టుమిట్లాడుతున్న జర్నలిస్టులను కూడా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉంటూ చికిత్స పొందుతున్న కొంతమందికి లక్షరుపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వార వైద్యం చేసిన అసుపత్రులకు సుమారు ఏడు ఎనమిది వందల కోట్ల రుపాయలు ప్రభుత్వం బాకీ ఉన్నందున కొన్ని ఆసుపత్రులు వైద్యం అందించేందుకు ముందుకు వస్తాలేరని వారికి రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే రెండు మదల కోట్ల రుపాయలు చెల్లించినట్లు తెలిపారు. రోజురోజుకు మీడియాపై దాడులు పెరుగుతున్నాయంటే మనలో అనైక్యతనే అందుకు కారణమాన్నారు. మీడియా సంస్థలు తమ స్వభావాన్ని కోల్పోయి పార్టీలకు అనుసందానంగా పనిచేయడం ప్రారంభించాయని చెప్పారు. దీని వల్ల జర్నలిస్టులు తమ పాలసీని మరిచి సంస్థ పాలసీలు అంటూ అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారని అన్నారు. చాలా విషయాలు సోషల్ మీడియా ద్వారనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తున్నాయన చెప్పారు. సోషల్మీడియాలో కూడా మంచి సంస్థలు ఉన్నాయని వాటికి కూడా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక పాలసీని తీసుకరానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఏ ,చంద్రశేఖరెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి. కోశాదికారి గుండాల యాదగిరి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణరెడ్డి, సలహాదారులు పుప్పాల ముట్టయ్య జర్నలిస్టులు కట్ట సుధాకర్ తెలుగమల దశరథ, దోటి శ్రీనివాస్ మదనాచారి రామకృష్ణ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎబివిపి కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్**

**దేవరకొండ, (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఏబీవీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.

విద్యార్థులను నిరుద్యోగ యువతను ఉద్ధరిస్తామని ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖను ఏమాత్రం పట్టించుకోవడం లేదని కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటు అని పేద విద్యార్థుల జీవితాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యాశాఖను అలాగే కొనసాగించి విద్యా ర్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ




ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవు తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు. ఆమోదించామన్నారు. మహాసభల్లో ఆమోదించిన విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి, నిరుద్యోగులు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ని గద్దెనెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో విద్యకు 6 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని మం డిపడ్డారు.ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని, ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వా న్ని గద్దెదించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, మరియు అభి చరణ్ పాండు రామ్ పవన్ సన్నీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులకు లింక్ లేకుండానే ప్రతి పేద కుటుంబానికి 12,000 ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి**

**పాలడుగు నాగార్జున సిపిఎమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్గొండ మండలంలో పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా




ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డు వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలియజేశారు. దీనివలన రామారం చందనపల్లి పానగల్లు సూరారం రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు. మండలానికి ప్రత్యేక తఃశిల్దర్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ,నాలుపరాజు సైదులు,,బొల్లు రవీందరు,ఉప్పుల గోపాలు, గోలి నర్సింహా, మానుపాటి ఎల్లయ్య, ఏపూరి జానయ్య ,కొత్త అంజయ్య, కందే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## ఘనంగా ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సుర్వి నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలను ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుర్వి నరసింహ గౌడ్ ను శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయ రామచంద్రం , ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ ,ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చామకూర రాజయ్య, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ , ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ,ఐ ఎన్ టి యు సి నారాయణపురం మండలం అధ్యక్షులు చెక్క నరసింహ, జిల్లా నాయకులు కంచర్ల జగ్గయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పిచ్చి కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

**నిరుపేద బాధితున్ని ఆదుకోవాలి : మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి**

**చౌటుప్పల్, డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ యాదవ్ తన మేకల 26 పిల్లలు దొడ్డిలో ఉండగా కొన్ని పిచ్చి కుక్కలు మేక పిల్లలపై దాడి చేసి కొరికి చంపివేయడంతో సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన వల్లపు మల్లేష్ యాదవ్ మేక పిల్లలు కుక్కల దాడిలో మరణించడంతో తీవ్రంగా నష్టపోయిన బాధితునికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.



## విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మోటకొండూరు మండల వైద్యాధికారి డాక్టర్ కట్ట విజయ్**

**మండల కేంద్రంలో ఎస్సి బాలుర వసతిగృహంలో ,మహాత్మ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు**

**సీజనల్ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయిన విద్యార్థులకు మందులు అందజేత**

**మోటకొండూరు,డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):**
విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మోటకొండూరు



మండల వైద్యాధికారి డాక్టర్ కట్ట విజయ్ అన్నారు. మండల పరిధిలోని ఎస్సి బాలుర వసతి గృహం,మహత్మా జ్యోతి బా పూలే బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు బాలికల గురుకుల వసతి గృహంలో 32 మందికి ,బాలుర వసతి గృహంలో నలుగురికి సీజనల్ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వారికి మందులు అందజేశామని తెలిపారు. అనంతరం పాఠశాలల పరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కట్ట విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే అన్ని లక్ష్యాలను సాధించవచ్చు అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని ,ఎంఎల్ హెచ్పి పార్వతమ్మ , హెచ్ ఈ వో నరసింహ ,ప్రిన్సిపాల్ జ్యోతి, వార్డెన్ ఆనంద్ ,ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ, యాకయ్య, ఆశా కార్యకర్తలు మహాలక్ష్మి, ఐలమ్మ ,వసతిగృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో శంకరయ్య

**అడ్డగూడూర్, డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):** అడ్డగూడూరు మండల పరిధిలోని గురుకుల పాఠశాలను ఎంపీడీవో శంకరయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేసి వంటగది ఆహార పదార్థాలు నిలువ మరియు భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం ఎంపీడీవో శంకరయ్య మరియు ఎంపీ ఓ ప్రేమలత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న మెనూ ప్రకారం అందించాలని సూచించారు పాఠశాల ప్రిన్సిపల్ కేర్ టేకర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







## ట్రిపుల్ ఆర్ నార్త్ సైడ్ టెండర్లపై భూ నిర్వాసితుల నిరసన

**చౌటుప్పల్, డిసెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**
ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నార్త్ సైడు టెండర్ల ప్రక్రియ పైన ఇచ్చిన ప్రకటన అశాస్త్రీయమని, 94% భూ సేకరణ అయిపోయిందని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ ప్రక్రియను కొనసాగించాలని చేస్తున్న ప్రచారము బూటకమని భూ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వాసితులు తో కలిసి ఎంపి ఈటల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లావ్యాప్తంగా ఒక్క రైతు కూడా అంగీకార పత్రం ఇవ్వకుండానే 94% ఎట్లా అయిపోయింది అని వాపోయారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు పోలీసుల అండతో 94% భూ సేకరణ అయిందని చెబుతూనే రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ, త్రీజీ నోటీసులు ఇస్తూ ఇంకా భూ సేకరణ ఎందుకు చేస్తున్నారు. ఇదేమైనా మీరు చెబుతున్న ప్రజా పాలన లేక రాచరిక పాలన ప్రభుత్వము,ప్రభుత్వ అధికారులు రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ముందుకు తీసుకెళ్తే భూ నిర్వాసితులు తిరగబడతారని, సావడానికి అయిన సిద్ధమే గాని భూములు ఇవ్వమని స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే భూనిర్వాసితులం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కలిసి ఈ టెండర్ ప్రక్రియ అశాస్త్రీయమని, భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ పైన కమిషన్ వేసి నిజ నిజాలని తేల్చాలని కోరారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నేడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ కలిసి టెండర్ ప్రక్రియ పైన జరుగుతున్న అశాస్త్రీయతను తెలియజేయడానికి హైదరాబాద్ కి పెద్ద ఎత్తున భూనిర్వాసితులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్, మరుపాక లింగం గౌడ్ ,సంద గళ్ళమల్లేష్ గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, నరసింహ యాదవ్, జంగయ్య యాదవ్, అంజయ్య, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి కలిసిన నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్

**చౌటుప్పల్,డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆయన సోమవారం ఆయన నివాసంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు గుజ్జరి శ్రవణ్ కుమార్, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్ , ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు యాదవ్ , కార్యదర్శి చింతల శివ ప్రసాద్ లు కూడా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి అందరినీ అభినందించారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి, యువతను యువజన కాంగ్రెస్ లో భాగం చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు యువత పార్టీ కార్యక్రమాలకు నిబద్ధతతో పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.



## భక్తిశ్రద్ధలతో వేప నరసింహమూర్తి మూర్తి శర్మ సత్యనారాయణ స్వామి వ్రతం

**గుండాల, డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):**
గుండాల సుద్దాల గ్రామ పురోహితులు వారి స్వగృహమున కుటుంబ సమేతంగాశ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం జరిగింది సుద్దాల గ్రామ ప్రజలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేపా నర్సింహమూర్తి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా మరియు గ్రామ, పరిసర గ్రామ భక్తులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ముందుగా ఎరకేశ్వర, నామేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సుద్దాల ప్రజల సంక్షేమం కోసం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేద




పండితులు అన్నారు.

సోమవారం దంపతులు పూజా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పర్వదినాన సుద్దాల ప్రజలంతా సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించుకున్నమన్నారు. ప్రజలంతా వచ్చి సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో ఈ గ్రామం సుభిక్షంగా పాడి పంటలతో మంచి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సత్యనారాయణ స్వామి వేడుకున్నాట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొత్తపల్లి కృష్ణమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సర వేడుకలలో గీత దాటితే చర్యలు తప్పవు

**మైనర్లకు మద్యం అమ్మితే క్రిమినల్ కేసులు**

**- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య)**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుమతి లేని వినోదర కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షించడంలో భాగంగా సోమవారం నాడు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ 6 యాదాద్రి జోన్ పరిధిలోని ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఫామ్ హౌస్‌లను పరిశీలించారు. అక్కడ ఉన్న సీసీటీవీ వంటి భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలిం చారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అనుమతులు లేని ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని యాజమాన్యానికి సూచించారు. మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట యాదాద్రి డిసిపి రాజేష్‌చంద్ర ఉన్నారు.

## సీఎం సహాయక నిధి చెక్కు అందజేత

**చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ**

**విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోత్ బాలునాయక్**

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30, (వార్తా వేదిక సూర్య):**
వెంకం భావి తండా గ్రామానికి చెందిన జాటోతు రవి తండ్రి తార్య గారికి సీఎం సహాయక నిధి నుండి విడుదలైన 39,000/- చెక్కును అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పానుగోతు బాలు నాయక్ అనంతరం మాట్లాడుతూ.. పేదల పాలిటి పెన్నిధై అనారోగ్యంతో బాధపడుతున్న వారికి.



ఆరోగ్యం మెరుగు కోసం రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ప్రతి పేద వాళ్లకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను పంపే కార్యక్రమాన్ని తీసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారి కృతజ్ఞతలు తెలిపారుమరియుఎస్టీ సేల్ అధ్యక్షులు కరంతోతు రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగోతు కృష్ణ , వడ్తియా శంకర్ , గ్రామ నాయకులు కరంతోతు శక్రు నాయక్, రమావత్ లాలసింగ్,రమవత్ రాజు, కోట, కొర్ర గంస్య హతిరం,కరం టొతు కృష్ణ,సుదీప్, పానుగోతు కిషన్, జగ్రామ్, గోపాల్,రమేష్, సురేందర్, రాములు,గన్నా, చించు,రఘు, పాండు, నవీన్ పాల్గొన్నారు.

## జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న యాదాద్రి జిల్లా జై గౌడ్ ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్

**నార్కట్‌పల్లి, (వార్తా వేదిక సూర్య):**
సోమవారం ప్రసిద్ధి పుణ్యక్షేత్రం నల్గొండ నార్కట్‌పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంని అదివారం మహేష్ గౌడ్ దర్శించు కున్నారు. శ్రీ జడల రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామాన్య భక్తుల్లాగా క్యూ లైన్‌లో నిలబడి దేవుడి దర్శనం చేసుకున్నారు భక్తులు పోటెత్తారు. భక్తులతో సరదాగా మహేష్ గౌడ్ ముచ్చటించారు.
కార్తీక మాసం ఆదివారం సందర్భంగా నల్గొండ జిల్లాలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే శివాలయాలకు చేరుకున్న భక్తులు స్వామి వారిని దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు.ఇక నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.
పరమశివుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగా యన్నారు.







# 2024 వెండితెరపై చీకటి వెలుగులు

- **2024 టాలీవుడ్‌కి ఎలా ఉంది ?**
- **టాప్ హిట్స్ ఏంటి - డిజాస్టర్ లు ఏంటి ?**
- **ఏ హీరో కి ఈ ఇయర్ బాగా ప్లస్ - ఏ స్టార్ కి ఈ ఇయర్ బిగ్ మైనస్**
- **టాలీవుడ్‌లో జరిగిన గుడ్ ఈవెంట్స్ ఏంటి - బాడ్ ఇన్సిడెంట్స్**

టాలీవుడ్‌లో 2024లో స్ట్రెయిట్ సినిమాలు చాలానే రిలీజయ్యాయి. సంఖ్యా పరంగా బాగుంది. అలాగే ఈ ఇయర్ లో రెండు సినిమాలు వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి టాలీవుడ్ స్థాయిని పెంచేసాయి అల్లు అర్జున్ పుష్ప 2 - 1400 కోట్లకి పైగా కలెక్ట్ చేసి కొత్త రికార్డు లు క్రియేట్ చేసింది , ప్రభాస్ కల్కి 2898 ఏ డి - దాదాపు 1200 కోట్లు కొల్లగొట్టింది అలాగే - . ఎన్టీఆర్ దేవర 521 కోట్లు వసూలు చేసింది. తేజ సజ్జ హను మాన్ 350 క్రోర్స్ కలెక్ట్




చేసింది , మహేష్ బాబు గుంటూరు కారం 172 కోట్లు , సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ 135 కోట్లు , దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ 106 క్రోర్స్ , నాని సరిపోదా శనివారం 100 కోట్లు వసూలు చేశాయి , ఏ ఎక్సపెక్టేషన్స్ లేకుండా కిరణ్ అబ్బవరం క - 53 కోట్లు కలెక్ట్ చేసి అందరిని ఆశ్చర్య పరిచింది . ఇక నాగార్జున నా సామి రంగ 40 క్రోర్స్ కలెక్ట్ చేసి టాప్ టెన్త్ ప్లేస్ లో నిలిచింది.

2024 జనవరిలో 20 సినిమాలు రిలీజ్ అయ్యాయి - వీటిలో గుంటూరు కారం , హను మాన్ , నా సామి రంగ హిట్స్ గా




నిలిచాయి . ఫిబ్రవరి లో 22 సినిమాలు విడుదలయ్యాయి వీటిలో అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ మంచి రివ్యూస్ అందుకుంది . ఇక మార్చ్ లో 32 సినిమాలు రిలీజ్ అయ్యాయి - వీటిలో విశ్వక్సేన్ గామీ మంచి రివ్యూస్ అందుకుంటే - సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ కలెక్షన్ ల పరంగా మెప్పించింది , ఏప్రిల్ లో 16 సినిమాలు విడుదల అయ్యాయి - వీటిలో ఏ ఒక్క సినిమా కూడా విజయం సాదించ లేదు . మే నెలలో 23 సినిమాలు రిలీజ్ అయ్యాయి - ఏ ఒక్క సినిమా కూడా ఆడియన్స్ ని ఎంటర్‌టైన్ చెయ్యలేదు. జూన్ నెలలో 24 సినిమాలు విడుదల అయ్యాయి - వీటిలో మ్యూజిక్ షాప్ మూర్తి మంచి రివ్యూస్ అందుకుంటే - ప్రభాస్ కల్కి 2898 ఏ డి వెయ్యి కోట్లకు పైగా వసూలు చేసింది. ఇక 2024 సెకండ్ హాఫ్ లో జులై నెలలో 11 చిత్రాలు విడుదల అయ్యాయి - వీటిలో పేకమేడలు మంచి రివ్యూస్ అందుకుంది, ఆగస్టు లో 32 చిత్రాలు విడుదల అయ్యాయి. వీటిలో కమిటీ కుర్రాళ్ళు, ఆయ్, మారుతి నగర్ సుబ్రహ్మణ్యం మంచి హిట్స్ గా నిలిచాయి - నాని సరిపోదా శనివారం వంద కోట్లు వసూలు చేసింది. సెప్టెంబర్ నెలలో 14 సినిమాలు రిలీజ్ అయ్యాయి - వీటిలో 35 ,మత్తు వదలరా 2 - మంచి రివ్యూస్ తో హిట్ గా నిలిచాయి , ఎన్టీఆర్ - కొరటాల కాంబినేషన్ లో వచ్చిన దేవర పార్ట్ 1 మంచి కలెక్షన్స్ సాధించింది. అక్టోబర్ లో 25 మూవీస్ ఆడియన్స్ ముందుకు వచ్చాయి - వాటిలో కిరణ్ అబ్బవరం క , దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ కలెక్షన్స్ కొల్లగొట్టాయి. నవంబర్ లో 18 సినిమాలు విడుదల అయ్యాయి సత్యదేవ్ జీబ్రా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక 2024 చివరిలో.. అంటే డిసెంబర్ లో 12 చిత్రాలు రిలీజ్ అయ్యాయి - వీటిలో అల్లు



అర్జున్ సుకుమార్ ల పుష్ప 2 - 1400 కి పైగా కలెక్షన్స్ కొల్లగొట్టి వావ్ అనిపించింది.

**2024 ఏ స్టార్‌కి కలిసొచ్చింది ?**

**ఈ ఇయర్ లో ఏ స్టార్ ఎన్ని ఫ్లాప్ లు మూటగట్టుకున్నారు ?**

**ఈ ఇయర్ అస్సలు ఒక్క సినిమా కూడా రిలీజ్ చెయ్యకుండా ఫాన్స్‌ని ఆడియన్స్‌ని డిస్సపాయింట్ చేసిన స్టార్‌లు ఎవరు?**

విక్టరీ హీరో వెంకటేష్ సైంధవ, రవితేజ ఈగల్ , మిస్టర్ బచ్చన్ , గోపీచంద్ భీమా , విశ్వాసం , వరుణ్ తేజ్ - ఆపరేషన్ వాలెంటైన్ , మట్కా , రామ్ - డబల్ ఇస్మార్ట్ , విజ్జయి దేవరకొండ - ఫామిలీ స్టార్ , రాజ్ తరుణ్ - పురుషోత్తముడు , తిరగబడ్డారు సామి , భలే





ఉన్నాడే , శ్రీ విష్ణు - ఓం భీం బుష్ , స్వాగ్, విశ్వక్సేన్ - మెకానిక్ రాఖీ లాంటి ఫ్లాప్ లు మూటగట్టుకున్నారు. సుహాస్ తనకు వచ్చిన ప్రత్యేకమైన క్రేజ్ ని కాష్ చేసుకునే ప్రయత్నంలో చేసిన మూడు సినిమాలు అంతగా ఆదరణకు నోచుకోలేదు.

**2024లో ఒక్క సినిమా కూడా రిలీజ్ చెయ్యని హీరోల లిస్ట్**

మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, రాంచరణ్ లాంటి టాప్ స్టార్స్ ఉన్నారు . ఇక నెక్స్‌ట్ బంచ్ అఫ్ హీరోలలో ముందుగా వచ్చే హీరో నాగ చైతన్య - అయన ఈ ఇయర్ ఒక్క మూవీ కూడా రిలీజ్ చెయ్యలేదు , అయన తండేల్ సినిమా 2025 ఫిబ్రవరి 7 న రిలీజ్ కానుంది . హీరో నితిన్ రాబిన్ హుడ్ కూడా 2025 కి పోస్ట్ ఫోన్ అయింది - అడవి శేష్ నెక్స్‌ట్ ఇయర్ -జి 2 , డెకాయిట్ మూవీస్ తో అలరించడానికి రెడీ అవుతున్నాడు. 2024 లో ఒక్క సినిమా




కూడా రిలీజ్ చెయ్యని స్టార్ ల లిస్ట్ లో కళ్యాణ్ రామ్ , నాగ సౌర్య, బెల్లంకొండ శ్రీనివాస్, నవీన్ పోలిశెట్టి, అఖిల్, తదితరులు చేరిపోయారు.

**2024 లో టాలీవుడ్ కి మెమరబుల్ మూమెంట్స్...**

ఈ ఇయర్ లో తెలుగు చిత్ర పరిశ్రమలో జరిగిన అపశ్రుతులు ఏంటి...

2024లో ఆనందకరమైన సందర్భాలలో ఎన్టీఆర్ వజ్రోత్సవం ప్రధమ స్థానం సంపాదించుకుంది. ఎన్టీఆర్ తొలిచిత్రం మన దేశం 1949 నవంబర్ 24 న రిలీజయింది - ఆ శుబారంభానికి 75 ఇయర్స్ కంప్లీట్ అయ్యాయి - ఈ సందర్భంగా ఒక చక్కని వేడుక నిర్వహించారు - ఈ వేడుకలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ భగీరథ




రచించిన తారకరామం పుస్తకావిష్కరణ జరిగింది . ఇదే సంవత్సరం హీరో బాలకృష్ణ తన సినీ ప్రస్థానం 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు . ఈ సందర్భంగా చక్కని వేడుక నిర్వహించారు.

ఇవి కాక నాగ చైతన్య - శోభిత ధూళిపాళ పెళ్లి , బాయ్ ఫ్రెండ్ తో కీర్తి సురేష్ మ్యారేజ్ సంతోషాన్ని పంచాయి.

ఈ ఏడాది పలు వివాదాలు టాలీవుడ్‌ను కుదిపివేశాయి. అల్లు అరెస్ట్ నుంచి జానీ మాస్టర్ నేషనల్ అవార్డ్ రద్దు వరకు పలు సంఘటనలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

పుష్ప 2 అరెస్ట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పుష్ప 2 పెయిడ్ ప్రీమియర్స్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళా అభిమాని మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. బెయిలు ఇచ్చినా - చెంచల్ గూడా జైల్లో ఒక రాత్రి ఉండాల్సి వచ్చింది.





# మతతత్వ ఫాసిస్టు బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల నుంచి భారతదేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యంను కాపాడుకోవాలి

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):** భారతదేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు మతతత్వ ఫాసిస్టు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ భారి నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని ప్రజలకు నల్లగొండ లోని సిపిఐ బహిరంగ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందుకు దేశంలోని అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు కమ్యూనిస్టు పార్టీ కూడా పోరాటం చేసిందని, అదే స్ఫూర్తితో మరోసారి బిజెపి, ఆర్ ఎస్ ఎస్ శక్తులకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని రాజా ఉద్ఘాటించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పోరాటల ఖిల్లా నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగసభను నిర్వహించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా , మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరయ్యారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు, కె.శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఎం.బాలనరసింహా, ఇ.టి.నరసింహా, వి.ఎస్.బోస్ వేదికపై ఆసీనుల య్యారు. సభలో డి.రాజా ప్రసంగిస్తూ.. వందేళ్ళ క్రింద స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొట్టమొదటి పార్టీ అని, వలసవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిందని తెలిపారు. అదే వందేళ్ళ క్రితం ఏర్పాటైన ఆర్ ఎస్ ఎస్ భారత స్వాతంత్రోద్యమంలో, బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలసవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో పాల్గొనలేదని విమర్శించారు. బిజెపి గురువు ఆర్ ఎస్ ఎస్ అని, దాని రాజకీయ విభాగమే బిజెపి అని అన్నారు. భారతదేశం మతపరమైన దేశం కావొద్దని, భారతదేశం లౌకిక గణ తంత్ర, ప్రజాతంత్ర దేశంగా ఫరిగడవిల్లాలని తాము నాడు కోరుకున్నామని, మతతత్వ వాదులను, మతతత్వ సంస్థలకు చెందిన సభ్యులను సిపిఐ సభ్యునిగా చేర్చుకోవద్దని నిర్ణయించిన మొట్ట మొదటి పార్టీ సిపిఐ అని రాజా చెప్పారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సైతం భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని,హిందూదేశంగా మారితే భారతదేశానికి పెను విపత్తుగా పరిణమిస్తుందని హెచ్చరించారని తెలిపారు. ప్రస్తుతం రాజ్యాంగానికి, దేశానికి , ప్రజాస్వామ్యానికి బిజెపి, ఆర్ ఎస్ ఎస్ నుంచి పెనుప్రమాదం ఏర్పడిందన్నారు. వారి నుంచి దేశాన్ని పరిరక్షించడం, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా కాపాడుకోవడం పెద్ద సవాల్ గా మారిందన్నారు. అప్పుడు బ్రిటిష్ పోర్చుగీస్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేసినట్టే, మతతత్వ, ఫాసిస్టులు, విభజన శక్తులైన బిజెపి, ఆర్ పారదోలే లక్షంగా చేసుకుని పనిచేయాల్సిన చారిత్రక కర్తవ్యం కమ్యూనిస్టులపై ఉందన్నారు.

**అంబేద్కర్‌ను తిడితే అమిత్ షా దేశంలో తిరగలేడు**

కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇలాగే తిడితే భారతదేశంలో తిరిగే పరిస్థితి ఉండబోదని, ప్రజలు తిరగబడుతారని , పోరాటం చేస్తారని రాజా హెచ్చరించారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పి, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని , ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయకపోతే ప్రధాని మోదీ హెూంశాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ హెూం మంత్రిగా ఉండేందుకు ఏ మాత్రం వీలు లేదని స్పష్టం చేశారు. విద్యా, ఉపాధి కల్పన, గృహవసతి, విద్యాహక్కు, ప్రాథమిక హక్కులు ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, పౌరులు గౌరవంగా ఉండాలని, రోడ్లపైన ఎవ్వరూ అడుకోవద్దని, తిండిలేకుండా ఉండకూడదని రాజ్యాంగంలో పొందపర్చిన విషయాన్ని రాజా వివరించారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, కానీ 75 సంవత్సరాల రాజ్యాంగ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ పేదలకు, సామాన్యులకు సమానత్వం , సౌభ్రాతృత్వం ఎక్కడ ఉన్నదని, ఎక్కడ న్యాయం అందుతుందని ప్రశ్నించారు. ఇప్పటికీ క్రిస్టియన్లు, ముస్లింపైన దాడులు జరుగుతున్నాయని, దళితులు, ఆదివాసీలపైన అత్యాచారాలు జరుగుతున్నాయని విమర్శించారు. భారతదేశంలో ప్రస్తుతం దళిత,గిరిజన మహిళలకు, పిల్లలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**అదానీ, అంబానీలను రక్షిస్తున్న మోదీ, బిజెపి**

అదానీ,అంబానీలను ప్రధాని మోదీ, బిజెపి రక్షిస్తోందని రాజా విమర్శించారు. అదానీ ప్రపంచ వ్యాపార వేత్తల్లోనే బిలినియర్ మారారని, ఆయనపై అమెరికా దేశంలో చార్జ్‌షీట్ దాఖలు చేసినా, ఆయనపై చర్చకు, చర్యకు మోదీ అంగీకరించడం లేదని, ఆయనను కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పేదలు, కార్మిక, రైతులకు మోదీ, బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమని, అదానీ, అంబానీ లాంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు వారు అనుకూలమని, అందుకే దేశంలో ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని అన్నారు. దేశంలో పిల్లలు,మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నట్టు సాక్షాత్తు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని రాజా అన్నారు. ప్రధాని మోదీ ఒక వైపు వికసిత్ భారత్ అని చెబుతున్నారని, మరోవైపు పెరిగి న ధరలతో ప్రజలు బాధపడుతున్నారని, వికసిత్ భారత్ ఎక్కడ ఉన్నదని రాజా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

**ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలె: రాజా**

భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల, వర్గ రహిత నూతన సమాజం కోసం, సోషలిస్టు భారతదేశం కోసం పోరాటం చేయాలని, అదే మన ముందు ఉన్న లక్షం అని రాజా సూచించారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండా లేని పల్లెలు, పట్టణాలు ఉండరాదని, ప్రతి గ్రామ, మున్సిపాలిటీల్లో కమ్యూనిస్టు పార్టీ బలంగా ఎదగాలని, ఆ దిశగా కమ్యూనిస్టు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..

సిపిఐ 99వ జన్మదినోత్సవాన అందరికీ విప్లవ శుభాకాంక్షలు లాల్స లాం..తెలిపారు. అనేకమంది మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మన పార్టీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. సిపిఐ(యం.ఎల్.)న్యూడెమాక్రసీ నాయకులు, మిత్రులు కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య అభినందనలు తెలిపారు అన్నారు. దీనినే భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావంగా తమ పార్టీ కూడా భావిస్తోందని ప్రకటించారు. చాలా సంతోషం,అక్టోబర్ విప్లవం ఇచ్చిన ఉత్తేజంతో ప్రపంచంలో అనేక దేశాలలోలాగే భారత్లో కూడా 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించింది అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం పెట్టిన అనేక "కుట్ర కేసుల్లో" పార్టీ నాయకులు సుదీర్ఘ జైలు శిక్షలు అనుభవించారు. ప్రజాసంఘాలులు ఏర్పాటు చేసి శ్రామికులు, రైతులు, మేధావులు, కళాకారులు, విద్యార్థుల సమస్యల మీద పోరాటాలు నడిపింది. అనేక హక్కులు సాధించారు. విజయాలు సాధించారు. సాయుధపోరాటంలో లక్షలాది మంది పాల్గొన్నారు. 4500మంది మరణించారు. ప్రధానంగా సాయుధపోరాట ఫలితంగా యూనియన్ సైన్యాలు హైదరాబాదుపై "పోలీసు యాక్షన్ " పేరుతో స్వాధీనం చేసుకున్నాయి. నిజాం భారతయూనియన్ తో విలీనమౌతున్నట్లు ప్రకటించాడు. తిరువాన్కూర్ కొచ్చిన్ సంస్థానంలో సిపిఐ సాయుధ పోరాటం నడిపింది. సంస్థానం రద్దయింది. భారతయూనియన్లో విలీనమైంది. తెలంగాణ సాయుధపోరాటాన్ని తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం అని అనటం సరైంది కాదు. దానిని పరిమితం చేయడం అవుతుంది. ఈ పోరాటంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత, కల్లు, గీత కార్మికులు, రజకులు, పంచ వృత్తులవారు,

దళితులు, మహిళలు, వైశ్య బ్రాహ్మణులతో సహా అందరూ పాల్గొన్నారు. సబ్బండ వర్గాలని మనం చెప్పుకునే సహస్ర వృత్తుల సమస్త జీవులు పాల్గొన్న పోరాటం ఇది. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం , ఆరుట్లలతో బాటు ధర్మబిక్షం , చాకలి ఐలమ్మ, నల్లా నర్సింహులు, దొడ్డి కొమురయ్య తదితరులు నాయకత్వం వహించారు. అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటం అనటం సరైందని అన్నారు.

తెలంగాణ సాయుధపోరాటం 1948 సెప్టెం బరు తర్వాత సాయుధ పోరాట లక్ష్యంనెరవేరింది. దాని విజయాలను అతిగా భావించుకొని ఇతర ప్రాంతాలకు విస్తృ తం చేయడం సరైంది కాదు. సాయుధపోరాటం ద్వారా భూకేంద్రీకరణ బద్ధలైంది. కానీ పేద ప్రజలకు న్యాయమైన భూమి దక్కలేదు. కౌలురైతులకు న్యాయం జరగింది. యూనియన్ సైన్యాలు రజాకార్లకు నామమాత్రపు శిక్షలు వేసి, కమ్యూనిస్టులపై వేట సాగించడంతో, పోరాటం తక్షణం విరమించలేని పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి రావడానికి ప్రయత్నించడంతో పాటు, చట్టబద్ధ పద్ధతుల్లో ప్రజా

ఉద్యమాలు నడపడం, ప్రజల గొంతుక వినిపించడం అంతే ప్రధానమైనవి. పార్లమెంటరి ప్రజాస్వామ్యంలో ఉన్న పరిమితుల్లో సిపిఐ అనేక విజయాలు సాధించింది. మొదటి పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షమైంది. ప్రజల వాణి సమర్థం గా వినిపించింది.ప్రపంచంలో మొదటిసారి బ్యాలెట్ ద్వారా కేరళలో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత పార్టీ చీలి నష్టపోయింది. అయినా కమ్యూనిస్టులు పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రా ల్లో అధికారంలోకి వచ్చారు. 140 కోట్ల ప్రజలున్న దేశంలో యునైటెడ్ ఫ్రంట్ ద్వారా అధికారంలో భాగస్వామ్యం వహించి హెూం, వ్యవసాయ శాఖల మంత్రిత్వ బాధ్యత తీసుకుంది. రాజభరణాల రద్దు చేయడంలో, బ్యాంకులు, బొగ్గు గనుల జాతీయకరణలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రధానపాత్ర నిర్వహించాయి అన్నారు.ప్రభుత్వరంగ పరిరక్షణలో ముందు పీటీన నిలబడ్డాయి. యుపిఏ-1 హయాంలో కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా ఆహారభద్రతా చట్టాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని, గృహహింస నిరోధక చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని సాధించింది. అలీన విదేశీ విధానాన్ని కొనసాగించడంలో ప్రభుత్వంపై తెచ్చింది. కార్మికుల హక్కులకై, విద్యార్థి యువజన హక్కులకై పోరాడింది. భాషాప్రయుక్త రాష్ట్రా లు సాధించింది. ఫాసిస్టు తరహా పాలనను ఎండగట్టేం దుకు సెక్యులర్, ప్రజాతంత్ర వామపక్షాల ఐక్యత కోసం పోరాటం నడిపింది. ఇవి కొన్ని మాత్రమే. ఈనాడు దేశప్రజలను భయభ్రాం తులకు లోను చేస్తూ శ్రామికవర్గ వ్యతిరేక, అభివృద్ధి నిరోధక చట్టాలను చేస్తున్న ఆర్. ఎస్. ఎస్., కార్పొరేట్ చేతుల్లో ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వం నుండి ప్రజలను రక్షిం చుకోవడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షిం చుకోవడానికి కలిసి వచ్చే అన్ని శక్తులతో కలిసి పోరాటాలు చేయడానికి పునరంకితమవుదాం అన్నారు. రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ధర్మబిక్షం , బి.ఎన్. రెడ్డి లాంటి విప్లవ యోధులు ప్రాతినిధ్యం

వహించిన నల్లగొండ నుండి నన్ను పార్లమెంటుకు పంపి గౌరవించారు. ఈ గౌరవం అసాధారణమైనది. పార్టీ

ప్రధాన కార్యదర్శి బాధ్యతలు ఇచ్చారు. అందుకు విప్లవాభివందనాలు. పోరుగడ్డ నల్లగొండ ప్రజానీకానికి

లాల్స లాం. కమ్యూనిస్టు సిద్ధాంతం అజరామరం. అమరవీరులకు లాల్సలాం. సుదీర్ఘ పోరాటాలు నడిపి, జైళ్లపాలయిన కామ్రేడ్స్ కు లాల్సలాం.ప్రతి పార్టీ సభ్యుడికి లాల్సలాం అన్నారు.

ఈ సభ లో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం స్వాగతం పలకగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ మల్లేపల్లి ఆదిరెడ్డి , మాజీ ఎంఎల్ ఉజ్జని యాదగిరి రావు, సిపిఐ యాద్రాది భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల మాకుల జంగయ్య, హైదరాబాద్ జిల్లా ఎస్.ఛాయాదేవితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికపై ఆశీనులైయ్యారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**